స్వాగతం పలికేందుకు సందడి

జోరుగా న్యూ ఇయర్ సంబురాలు

- కేకులు, స్వీట్లు, రంగులు, బిర్యానీల అమ్మకాల జోరు..

నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు ఆదివారం దుకాణాల వద్ద సందడి చేశారు. ఈ మేరకు కేకులు, స్వీట్లు, రంగులు, బిర్యానీలు కొనేందుకు క్యూ కట్టారు. ఈ సందర్భంగా వ్యాపారులు ప్రత్యేక ఆఫర్లు పెట్టి జనాన్ని ఆకట్టుకున్నారు. సాయంత్రం నుంచే యువత కేరింతలు కొడుతూ సంబురాలు చేసుకున్నారు. రాత్రి మహిళలు వాకిళ్లలో రంగురంగు ముగ్గులు వేశారు.

– సాక్షి నెట్‌వర్క్


సుజాతనగర్: ముగ్గులు వేస్తున్న మహిళలు


కొత్తగూడెంలోని హనుమాన్‌బస్తీలో వేడుకలు


కొత్తగూడెంటౌన్: పెద్దబజార్‌లో జనం కోలాహలం


టేకులపల్లిలోని గురుకులంలో విద్యార్థుల సందడి..


ఇల్లెందు: బేకరీ వద్ద కేకుల కొనుగోలు..


కేకుల అమ్మకాలు..


జూలూరుపాడులో..


టేకులపల్లిలో..


కొత్తగూడెంలో బిర్యానీ పాయింట్ వద్ద..


సుజాతనగర్‌లో అమ్మకానికి సిద్ధం చేసిన కేకులు

క్లుప్తంగా

సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

టేకులపల్లి: బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ మీడియా కో ఆర్డినేటర్ దారావత్ నాగేంద్రనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటిస్తే కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారత దేశంలో ఉన్న బంజారా జాతి బిడ్డలు హర్షిస్తారని, కాంగ్రెస్ పార్టీకు ఎప్పుడు తోడుగా ఉంటారని తెలిపారు.

సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణ పరిధి మేదరబస్తీ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం సరస్వతీదేవి విగ్రహాన్ని వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం వాసవీక్లబ్ సహకారంతో విట్రోల్యాబ్స్ అధినేత నరసింహారావు, అనసూయ సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి నర్సింహారావు, హెచ్ఎం బీవీఎల్.కుమార్, వాసవీక్లబ్ అధ్యక్షులు రాజమనోహరరావు, కార్యదర్శి సుధీర్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వాలీబాల్ పోటీలు

ఇల్లెందురూరల్: మండలంలోని బొజ్జాయిగూడెం గ్రామంలో యంగ్‌తరంగ్ యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం నుంచిఇల్లెందు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో విజేతకు రూ.10,116, ద్వితీయ బహుమతిగా రూ.8,116, తృతీయ బహుమతిగా రూ.6,116, చతుర్థ బహుమతిగా రూ.4,116లతోపాటు జ్ఞాపికను అందజేస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9618259747, 7702701848, 7893076642, 8179122696 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేస్తాం

పాల్వంచరూరల్: ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్వంచ మున్సిపల్ పరిధిలో కొంతమంది ఎలాంటి అధికారిక హోదా లేకున్నా ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బీఎస్పీ జోనల్ ఇన్‌చార్జ్ కామేష్ అన్నారు. పార్టీ స్థానిక కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎలాంటి అధికార హోదాలేని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మున్సిపల్ వార్డుల్లో ప్రోటోకాల్ విస్మరించి పర్యటిస్తున్నారన్నారు. కుమారి, వసుంధర, ఆనందరావు, హరికృష్ణ నాతన్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఇల్లెందు: పట్టణంలోని జేకే ఏరియాలో గల శ్రీ హరిహర క్షేత్రం ఆలయ కమిటీ చైర్మన్ లోధ్ కృష్ణ ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియేల్ తదితరులు ఉన్నారు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తగూడెంఅర్బన్/టేకులపల్లి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరానికి తన వంతు సహాయసహకారాన్ని అందిస్తామని కొత్తగూడెం, ఇల్లెందు ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య అన్నారు. ఆదివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ (టీపీటీఎఫ్) నాయకులు కొత్తగూడెం, టేకులపల్లిలో కలిసి వారి సమస్యలను తెలిపారు. ఈ మేరకు ఎ మ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జి.హరిలాల్, వర్గ సభ్యులు ఎం.రామాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు టి.సత్తిబాబు, వి.సరియా, జిల్లా కార్యదర్శులు రమేష్, బాలు, సభ్యులు సిహెచ్.బుచ్చిరాములు, వెంకటేశ్వర్లు, సుధాకర్, బి.వీరన్న, జిల్లా కౌన్సిలర్ భిక్షమయ్య, కార్యదర్శి రమణ,సభ్యులు వెంకట్రామయ్య, నాగేశ్వరరావు జి.నందా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు సన్మానం..

పాల్వంచరూరల్: స్థానిక మార్కెట్ ఏరియాలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్, ప్రముఖ వ్యాపారుల ఆధ్వర్యంలో బోడేపూడి ప్రాంగణంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును సత్కరించారు. బి.వి.రావు, బోడేపూడి చిన్న, కనగాల అనంతరాములు, నల్లమల్ల వేణు, రెహమాన్, సంక్రాంతిరవి, దారాకరుణాకర్, చంద్రరవి, కిరణ్, చలపతిరావు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): చుంచుపల్లి మండల పరిధిలోని విద్యాన గర్ కాలనీ ఒక ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, మాధవరావు, పద్మ, బానోత్ గోవిందు, యాంద్ర మహేష్, ప్రభాకర్‌రావు, బానోత్ లక్ష్మి, అల్లాడి నర్సింగరావు, శ్రీనివాస్‌రెడ్డి, పోలిన శ్రీనివాస్, దుర్గారావు, భూక్యా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: ఇల్లెందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్, మహిళా నాయకులు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిశారు. కోయగూడెంలోని ఆయన నివాసంలో ఆయన్ను కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర డైరీని జ్ఞాపికగా అందజేసి సన్మానించారు. నాయకులుభూక్యా వెంకటేష్, గడ్డం మధురెడ్డి, చిలువేరు శేఖర్, చింత కళ్యాణ్, బానోత్ దేవా, సుమిత్ కోరి, మాలోత్ గణేష్, చంద్రశేఖర్, గుడిచుట్లు నవీన్ యాదవ్ పాల్గొన్నారు.


కొత్తగూడెంఅర్బన్: ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు


టేకులపల్లి: ఎమ్మెల్యే కోరం కనకయ్యను సన్మానిస్తున్న నాయకులు

అథ్లెటిక్స్‌లో కానిస్టేబుల్ ప్రతిభ

కొత్తగూడెంఅర్బన్: హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో త్రీటౌన్ కానిస్టేబుల్ రత్నకుమారి మూడు బంగారు పతకాలు సాధించింది. ఈ మేరకు ఆదివారం పోలీసు స్టేషన్‌లో సీఐ మురళి రత్నకుమారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మూడుబంగారు పతకాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జీవన్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.


రత్నకుమారిని సన్మానిస్తున్న సీఐ మురళి

వనభోజన మహోత్సవం

పాల్వంచరూరల్: పాల్వంచ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో వనభోజన మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం శ్రీనగర్ శ్రీచండీ సర్వజ్ఞపీఠం ఆధ్వర్యంలో ఈనెల 24న కొత్తగూడెం కార్తీకవనం నర్సరీలో జరగనున్న విశ్వశాంతి కల్యాణ మహోత్సవ అష్టలక్ష్మీ యాగం ప్రచార కరపత్రాలను టీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ఎస్వీఆర్‌కె.ఆచార్యులు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నెమలికొండ కిరణ్‌కుమార్, వింజమూరి వేణుగోపాలాచార్యులు, ఆనంద్, సంపత్, శ్రీనివాస్, మోహన్‌శర్మ, రాంప్రసాద్, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

క్యాలెండర్లు..

పాల్వంచరూరల్: స్థానిక కేటీపీఎస్ కాలనీలోని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ హెచ్ 1535 యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ప్రాంతీయ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ.వజీర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణ, కోశాధికారి పుట్టా నాగేశ్వరరావు, జెన్‌కో అధ్యక్షుడు పి.రాము, ఎం.శ్రీధర్, అక్కెనపల్లి వెంకటేశ్వర్లు, వి.ధనయ్య, అల్లాడి పుల్లారావు, నాగేశ్వరరావు, ప్రసాద్, రామచందర్, నర్సిరెడ్డి, శ్రీహరి, రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

గోశాలకు పశువుల అప్పగింత...


వాహనంలో గోవులు

పాల్వంచరూరల్: అక్రమంగా వాహనాల్లో తరలిస్తున్న గోవులను పోలీసులు పట్టుకుని గోశాలకు ఆదివారం అప్పగించారు. శ్రీకాకుళం నుంచి హైద్రాబాద్‌కు నాలుగు వాహనాల్లో తరలిస్తున్న 53 గోవులను సత్తుపల్లి పోలీసులు పట్టుకున్నారు. పాల్వంచలోని అన్నపూర్ణగోశాలకు అప్పగించినట్లు అన్నపూర్ణ గోసంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఆంజనేయశర్మ తెలిపారు. ఇందులో నాలుగు గోవుల పరిస్థితి విషమంగా ఉందన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే జైలుకే..

కొత్తగూడెంఅర్బన్: డ్రంకెన్ డ్రైవ్ కేసులో దొరికితే జైలుశిక్ష తప్పదని ట్రాఫిక్ ఎస్సై కె.నరేష్ అన్నారు. ఆదివారం స్థానిక స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదివారం, సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మద్యానికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త, పర్యవేక్షణ ఉండాలని, అందరూ బాధ్యతయుతంగా వ్యవహరించాలని సూచించారు.

అక్షింతలతో శోభాయాత్ర

పాల్వంచరూరల్: అయోధ్య స్వామి వారిసేవిత అక్షింతలను శ్రీరామజన్మక్షేత్ర పాల్వంచశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ, మండల పరిధిలో శోభయాత్రను నిర్వహించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ మేదరమెట్ల పార్థసారధి, విశ్వహిందూపరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, వి.మురళీకృష్ణ, జిల్లా అధ్యక్షులు చిలూకూరి నాగేశ్వరరావు, భూక్యామోహన్, రామగిరి ప్రసాద్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాసరావు, భాజాపా జిల్లా అధికార ప్రతినిధి భీమాల్, గంధం నాగేంద్రప్రసాద్, సందీప్, దుర్గప్రసాద్ పాల్గొన్నారు

సన్మానం...


ఇల్లెందు: సన్మానిస్తున్న అధికారులు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా ఏజీఎంగా పనిచేసిన పంజాల శ్రీనివాస్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో ఆదివారం జీఎం కార్యాయంలో ఘనంగా సన్మానించారు. ఎస్ఓటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం(ఐఈడీ) గిరిధర్ రావు, ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, అధికారులు విజయశేఖర్‌బాబు, జీవీ మోహన్ రావు, దీలీప్‌కుమార్, క్రిష్టఫర్, దనుంజయ రెడ్డి, అంజిరెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్ : చుంచుపల్లి మండలంలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కృషి చేసిన కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ నాయకులను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త బొగ్గు బావులు ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు నాయకులు రజాక్, తూముచౌదరి, ఆళ్లమురళీ, డాక్టర్ శంకర్‌నాయక్, నాగేంద్రత్రివేదిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, భీముడు, నాగరాజు, గౌస్, సత్తార్, మోహన్ రెడ్డి, నటరాజ్, జెల్లీ కిరణ్‌గోపి, నాగిరెడ్డి పాల్గొన్నారు.